# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

గురువారం, హైదరాబాద్ 21.08.2025 | 24 క్యారెట్లు 10,015.00 | కిలో వెండి 1,25,000 | 27 °C | సంపుటి:3 | సంచిక:233

www.vishalabharati.com


- ఉత్తమ్ కుమార్ రెడ్డిపై తీరును నిరసిస్తూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అలకబూనారు
- సాగర్ గేట్లు తెరిచేందుకు ఇద్దరు మంత్రులతో మంత్రి అడ్లూరి రెడీ అయ్యారు
- 10 గంటలకు బేగంపేటకు రావాల్సిన మంత్రి ఉత్తమ్ ఆలస్యంగా వచ్చారు
- ఎదురుచూసిన మంత్రి వెంకట్ రెడ్డి అక్కడి నుంచి అలిగి వెళ్లిపోయారు
- దాంతో ఇద్దరు మధ్య ఆధిపత్య పోరు మరోసారి మొదలైందనే చర్చ జరిగింది
- దీనికి బలం చేకూర్చేలా ఇద్దరు మంత్రులు ఒకే వేదిక పంచుకున్న మాట్లాడుకోలేదు
- నల్గొండ మంత్రుల మధ్య గ్రూప్ వార్ మరోసారి హాట్‌టాపిక్ అయ్యింది



# ఇద్దరు మంత్రులు ఒక్కటయ్యారా..!?



## ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మధ్య గొడవ సద్దుమణిగినట్టు తెలుస్తోంది

2 లో

నల్గొండ జిల్లా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మధ్య గొడవ సద్దుమణిగినట్టు తెలుస్తోంది. కొద్దిరోజుల క్రితం.. ఉత్తమ్ కుమార్ రెడ్డిపై తీరును నిరసిస్తూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అలకబూనారు. నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ గేట్లు తెరిచేందుకు ఇద్దరు మంత్రులతో జిల్లా ఇంచార్జ్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రెడీ అయ్యారు. ఇందుకోసం హెలికాప్టర్ సైతం రెడీ చేశారు. అయితే 10 గంటలకు బేగంపేటకు రావాల్సిన మంత్రి ఉత్తమ్ ఆలస్యంగా వచ్చారు. - విశాలభారతి, స్టేట్ బ్యూరో





# సింగరేణికి 'గోల్డెన్' ఛాన్స్

## సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఖనిజ అన్వేషణ రంగంలో కీలక విజయం

- కర్ణాటక రాష్ట్రంలోని బంగారం, రాగి గనుల అన్వేషణ లైసెన్స్‌ను దక్కించుకుంది
- గనుల మంత్రిత్వ శాఖ నిర్వహించిన వేలంలో L-1 బిడ్డర్‌గా నిలిచింది
- వచ్చే ఐదేళ్లలో ఈ అన్వేషణ పనులను పూర్తి చేయాలని లక్ష్యం
- అన్వేషణ అనంతరం, సంస్థ తుది నివేదికను కేంద్రానికి సమర్పిస్తుంది
- దాని ఆధారంగా కేంద్రం ఆ గనులను మైనింగ్ కోసం వేలం వేస్తుంది.

2 లో

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
బొగ్గు ఉత్పత్తిలో సుదీర్ఘ అనుభవం ఉన్న సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (SCCL) ఖనిజ అన్వేషణ రంగంలో కీలక విజయం సాధించింది. కర్ణాటక రాష్ట్రంలోని దేవదుర్గ్ ప్రాంతంలో ఉన్న బంగారం, రాగి గనుల అన్వేషణ లైసెన్స్‌ను సింగరేణి సంస్థ దక్కించుకుంది. గనుల మంత్రిత్వ శాఖ నిర్వహించిన వేలంలో 37.75% రాయల్టీ కోట్ చేసి L-1 బిడ్డర్‌గా నిలిచిందని సంస్థ సీఎండీ ఎన్. బలరామ్ తెలిపారు. ఈ విజయం

మిగతా 2 లో



## మేడారం జాతరకు రూ.150 కోట్లు

- ఆసియాలోనే అతి పెద్ద మేడారం సమ్మక్క సారలమ్మ జాతర 2026 లో జరగనుంది
- ఈ జాతరను తెలంగాణ కుంభమేళా అని కూడా పిలుస్తారు
- తెలంగాణ ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించింది
- ఏకంగా రూ. 150 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది
- ఇది గతంలో ఎన్నడూ లేని విధంగా జాతరకు కేటాయించిన అత్యధిక మొత్తం
- నాలుగు రోజుల పాటు ఈ జాతరను అత్యంత వైభవంగా నిర్వహిస్తారు

2 లో

## పాతబస్తీ ఓల్డ్ సిటీ కాదు.. ఒరిజినల్ సిటీ: సీఎం రేవంత్ రెడ్డి

- అభివృద్ధిని అడ్డుకుంటున్న వారికి ప్రజలే అడ్డుకట్ట వేయాలి- సీఎం రేవంత్ రెడ్డి
- గచ్చిబౌలిలో డిస్ట్రిక్ట్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శంకుస్థాపన చేశారు
- అభివృద్ధిలో చంద్రబాబాబు, వైఎస్ రాజశేఖర్ రెడ్డిల పాత్రను గుర్తు చేసుకున్నారు
- రాజీవ్ గాంధీ ఆశయాల వల్లే ఐటీ రంగంలో తెలుగు యువత అగ్రస్థానం
- మూసీ ప్రక్షాళన , మెట్రో విస్తరణ వంటి కీలక ప్రాజెక్టులు ఉన్నాయి
- పాతబస్తీని ఓల్డ్ సిటీగా కాకుండా ఒరిజినల్ సిటీగా గుర్తించాలన్నారు

2 లో







## చేవెళ్ల మాజీ ఎంపీ ఇంట్లో ఐటీ సోదాలు

- చేవెళ్ల మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి నివాసంలోనూ ఐటీ అధికారులు తనిఖీలు
- 24 గంటలకు పైగా అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు
- ఆరు కంపెనీల్లో ఆదాయపు పన్ను శాఖ విస్తృత స్థాయిలో తనిఖీ చేస్తోంది
- రియల్ ఎస్టేట్ కంపెనీలపై అధికారులు దృష్టి సారించారు
- రంజిత్ రెడ్డి డీఎస్ఆర్ కన్స్ట్రక్షన్ కంపెనీలో భాగస్వామిగా ఉన్నారు
- నాలుగు ఐటీ టీమ్స్ ఆయన ఇంటికి చేరుకుని తనిఖీలు ప్రారంభించాయి

2 లో

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
చేవెళ్ల మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి నివాసంలోనూ ఐటీ అధికారులు తనిఖీలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే 24 గంటలకు పైగా అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. అలానే మరో ఆరు కంపెనీల్లో ఆదాయపు పన్ను శాఖ విస్తృత స్థాయిలో తనిఖీ చేస్తోంది.



2 లో

## జోకర్‌ను ఎన్నుకుంటే పాలన సర్కస్‌లానే ఉంటుంది

- విద్యుత్ అధికారులు వైర్లనూ కత్తిరించడంపై కేటీఆర్ తీవ్ర విమర్శలు
- జోకర్‌ను ఎన్నుకుంటే ఇలాంటి సర్కస్ ఫీట్లే చూడాల్సి వస్తుందని ఎద్దేవా
- ఇంటర్నెట్ కేబుల్స్‌ను టీజీఎస్‌పీడీసీఎల్ అధికారులు కట్ చేశారని తెలిపారు
- లక్షలాది మంది వినియోగదారులు ఇబ్బంది పడ్డారని పేర్కొన్నారు



# పిఆర్టియుటిఎస్ దేవరుప్పుల ధర్నా పోస్టర్ ఆవిష్కరణ

**దేవరుప్పుల, విశాలభారతి:**
సెప్టెంబర్ 1, 2004 తర్వాత అమలు పరుస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుపరిచి పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలుపరచాలని సెప్టెంబర్ 1వ తేదీన హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద పిఆర్టియు టీఎస్ సంఘం ఆధ్వర్యంలో చేపట్టే మహా ధర్నా పోస్టర్ను జనగామ మండల కేంద్రంలో గల మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో మండల విద్యాశాఖాధికారి శ్రీమతి గుంటిపల్లి కళావతి గారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్షులు అంబటి అంజయ్య గారు మాట్లాడుతూ ఎలాంటి షరతులు లేని, కాంట్రిబ్యూట్ లేని విధంగా 30 సంవత్సరాలుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించిన ఉద్యోగికి ఉద్యోగి విరమణ అనంతరం ఎలాంటి అస్యూరెన్స్ లేకుండా ఉన్నటువంటి షేర్ మార్కెట్ పెట్టుబడులపై ఆధారపడిన స్థిరమైన పెన్షన్ లేని లోపభూయిష్టమైన , అసంబద్ధమైన సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని అలాగే గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో సిపిఎస్ రద్దు చేస్తామని చెప్పిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సిపిఎస్ పెన్షన్ విధానాన్ని రద్దుపరిచి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి గోలి తిరుపతి రెడ్డి రాష్ట్ర బాధ్యులు వనంలక్ష్మణ్ రావు, దోసపాటిశ్రీనివాస్, మదన్మోహన్రెడ్డి, శోభారాణి, మెతుకురాజు, బైరీ అశోక్,దాసరి వెంకన్న, పద్మావతి, రామన్న, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు మంత్రులు ఒక్కటయ్యారా..!

అయితే అప్పటివరకు ఎదురుచూసిన మంత్రి వెంకట్ రెడ్డి.. అక్కడి నుంచి అలిగి వెళ్లిపోయారు. దాంతో ఇద్దరు మధ్య ఆధిపత్య పోరు మరోసారి మొదలైందనే చర్చ జరిగింది. దీనికి బలం చేకూర్చేలా ఇద్దరు మంత్రులు కూడా పలుమార్లు ఒకే వేదిక పంచుకున్న మాట్లాడుకోలేదు.. దాంతో నల్గొండ మంత్రుల మధ్య గ్రూప్ వార్ మరోసారి హాట్‌టాపిక్ అయ్యింది. కానీ మంత్రి వెంకట్ రెడ్డి ఇంట్లో జరిగిన ఓ వేడుకకు హాజరయ్యారు. ఈ ఇద్దరు మంత్రులు ఒకరినొకరు మిఠాయిలు తినుపించుకున్నారు. ప్రస్తుతం ఈ ఇద్దరు మంత్రులు అప్యాయంగా కలుసుకున్న ఫొటోలు తెగ వైరల్ అవుతున్నాయి..

తాజాగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఇంట్లో ఓ వేడుక జరిగింది. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తాత కావడంతో ఆ ఫంక్షన్‌కు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని ఆహ్వానించారు. ఈ వేడుకకు హాజరైన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తన సహచర మంత్రికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డికి మిఠాయిలు తినిపించారు. అయితే ఇద్దరు మంత్రులు అప్యాయంగా దిగిన ఫోటోలను షేర్ చేశారు. కొద్దిరోజులుగా ఇద్దరు మంత్రుల మధ్య గొడవలు జరుగుతున్నాయన్న ప్రచారానికి దీంతో చెక్ పడినట్టు అయ్యింది.

ఇక్కడే మరో వాదన సైతం వినిపిస్తోంది. ఇటీవల మంత్రి పదవి కోసం రాజ్‌గోపాల్ రెడ్డి దూకుడు పెంచారు. తనకు మంత్రి పదవి ఇవ్వాల్సిందేనంటూ కాంగ్రెస్ హైకమాండ్‌ను బెదిరిస్తున్నారు. తనకు మంత్రి పదవి ఇవ్వకపోతే.. ఎమ్మెల్యే పదవికి సైతం రాజీనామా చేసేందుకు రెడీగా ఉన్నానంటూ బ్లాక్ మెయిల్ చేస్తున్నారు. అటు సీఎంను ప్రతిరోజు టార్గెట్ చేస్తున్న రాజ్‌గోపాల్ రెడ్డి.. కాంగ్రెస్ పార్టీకి కంట్లో నలుసులా మారిపోయారు. ఈ నేపథ్యంలో ఇద్దరు మంత్రులు కలుసుకోవడం జిల్లాలో హాట్‌టాపిక్‌గా మారింది.

ఇదిలా ఉంటే కాంగ్రెస్ హైకమాండ్ మాత్రం రాజ్ గోపాల్ రెడ్డి వ్యవహారంపై సీరియస్‌గా ఉన్నట్టు తెలుస్తోంది. ఆయన నేరుగా కాంగ్రెస్ హైకమాండ్‌కే సవాల్ విసురుతుండటంతో.. చర్యలు తీసుకోవాలంటూ క్రమశిక్షణ కమిటీని ఆదేశించినట్టు తెలుస్తోంది. తాజాగా రాజ్ గోపాల్ రెడ్డి తిరుగుబాటుపై క్రమశిక్షణ కమిటీ ఫోకస్ పెట్టినట్టు తెలుస్తోంది. త్వరలోనే మరోసారి భేటీ అయ్యి రాజ్‌గోపాల్ రెడ్డిపై చర్యలు తీసుకునే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. అయితే ఇన్నాళ్లు తన తమ్ముడికి అండగా ఉన్న మంత్రి



కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. తాజాగా రాజ్‌గోపాల్ రెడ్డిని పక్కన పెట్టేశారు.

రాజ్‌గోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇచ్చే అంశం తన పరిధిలో లేదని తేల్చేశారు. అయితే వెంకట్ రెడ్డిని తప్పించి.. రాజ్‌గోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వొచ్చనే హైకమాండ్ ప్రతిపాదనతోనే మంత్రి ఈ వ్యాఖ్యలు చేసినట్టు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో మరో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కూడా గొడవకు దిగితే.. తన మంత్రి పదవికి ఎసరు వచ్చి పడుతుందని మంత్రి వెంకట్ రెడ్డి ఓ అంచనాకు వచ్చినట్టు తెలుస్తోంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలకంగా మారారు. ఒకవేళ ఉత్తమ్ కుమార్ రెడ్డి.. రాజ్‌గోపాల్ రెడ్డి వైపు మొగ్గుచూపితే.. వెంకట్ రెడ్డికి పదవి గండం తప్పదు. ఈ నేపథ్యంలోనే ఉత్తమ్ కుమార్ రెడ్డితో వెంకట్ రెడ్డి కలిసిపోయారని టాక్ వినిపిస్తోంది..

మొత్తంమీద నల్గొండ జిల్లాలో ఇద్దరు మంత్రులు కలిసిపోవడంతో కాంగ్రెస్ శ్రేణులు ఖుషీ అవుతున్నాయి.

ఇన్నాళ్లు జిల్లాలో ఆధిపత్య పోరు కోసం ప్రయత్నించినా మంత్రులు.. ఇలాగే కలిసిపోయి పనిచేస్తే.. జిల్లాలో హస్తం పార్టీకి తిరుగు ఉండదని అంటున్నారు. అంతేకాదు.. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ పార్టీకి మరింత అడ్వాంటేజ్‌గా మారుతుందని పార్టీ వర్గాలు అంటున్నాయి. మరోవైపు ఇద్దరు మంత్రుల జత కట్టడంపై రాజ్ గోపాల్ రెడ్డి ఎలా రియాక్ట్ అవుతారు అనేది కూడా ఇప్పుడు జిల్లాలో చర్చనీయంశం అవుతోంది.

# జన్మదినం సందర్భంగా పండ్ల పంపిణీ



**చిన్న గూడూర్, విశాలభారతి:**
చిన్న గూడూరు మండలంలోని మేఘ్య తండా గ్రామ పంచాయతీకి చెందిన కరోభార్, మల్టీపర్పస్ వర్కర్ బాదావత్ శివాజీ గత కొన్ని రోజులుగా వైరల్ జ్వరంతో బాధపడుతున్న విషయం తెలిసి, డోర్నకల్ నియోజకవర్గ మాజీ మంత్రి డి.ఎస్.రెడ్యా నాయక్ జన్మదిన వేడుకల సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ బాదావత్ సురేష్ బుధవారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. శివాజీ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని వైద్య సూచనలు పాటించాలని కుటుంబ సభ్యులకు సూచించారు. అనంతరం పండ్లను అందజేస్తూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, వీరన్న, మంగ్యా, సహా పలువురు గ్రామ పెద్దలు పాల్గొని బాదావత్ సురేష్ సేవాభావాన్ని ప్రశంసించారు. రెడ్యా నాయక్ జన్మదినం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం సామాజిక చైతన్యానికి నిదర్శనమైంది.

# రాజీవ్ గాంధీ సేవ మరువలేనిది



**చౌటుప్పల్, విశాలభారతి:**
పట్టణ కేంద్రంలో ఉన్న రాజీవ్ స్మారక్ భవనంలో భారత రత్న మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా రాజీవ్ ట్రస్ట్ కోశాధికారి మహ్మద్ ఖయుం ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ విచ్చేసి తదనంతరం వారు మాట్లాడుతూ భారతరత్న మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ భారతదేశానికి చేసిన సేవను మరువలేనిదని ఆయన దేశ ప్రధానిగా ఉన్న సమయంలో దేశ అభివృద్ధి తో పాటు ప్రజల సంక్షేమం కోసం అనేక పతకాలను అమలు చేశాడని ఆయన తెలిపారు. రాజీవ్ ట్రస్టు కోశాధికారి మహమ్మద్ ఖయ్యూం సభ్యులు నల్ల నరసింహ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఎస్.కె జానీ బాబు మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లింగస్వామి గౌడ్ ఓబీసెల్ అధ్యక్షులు యేసు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణికి 'గోల్డెన్' ఛాన్స్

(మొదటి పేజీ తరువాయి)
సింగరేణి సంస్థకు కీలక ఖనిజాల రంగంలో శుభారంభమని.. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన దిశలో ఇతర రంగాల వైపు విస్తరించేందుకు ఇది మొదటి అడుగు అని బలరామ్ పేర్కొన్నారు. వచ్చే ఐదేళ్లలో ఈ అన్వేషణ పనులను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టకున్నట్లు ఆయన వెల్లడించారు.దేవదుర్గ్ ప్రాంతంలోని బంగారం, రాగి గనిలో సింగరేణి త్వరలోనే అన్వేషణ కార్యకలాపాలు ప్రారంభించనుంది. అన్వేషణ అనంతరం, సంస్థ తుది నివేదికను కేంద్రానికి సమర్పిస్తుంది. దాని ఆధారంగా కేంద్రం ఆ గనులను మైనింగ్ కోసం వేలం వేస్తుంది. మైనింగ్ హక్కులు దక్కించుకున్న సంస్థలు, గని ఆపరేషన్ గడువు పూర్తయ్యే వరకు సింగరేణికి 37.75% రాయల్టీ చెల్లిస్తాయి. ఈ అన్వేషణకు సుమారు రూ.90 కోట్లు ఖర్చు అవుతుందని.. ఇందులో రూ.20 కోట్లు కేంద్రం సబ్సిడీగా అందిస్తుందని సింగరేణి తెలిపింది. ఈ విజయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు. బొగ్గు రంగంలో 136 ఏళ్ల అనుభవం ఉన్న సింగరేణి ఇప్పుడు కీలక ఖనిజాల అన్వేషణలో ముందంజ వేయడం గర్వించదగిన విషయమని అన్నారు. భారతదేశంలో అగ్రగామిగా భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో సింగరేణి నిలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సీఎండీ బలరామ్ ఈ విజయాన్ని ఉద్యోగుల కృషికి అంకితం చేస్తూ వారికి అభినందనలు తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరం మార్చి 13న దేశవ్యాప్తంగా 13 ఖనిజ గనుల అన్వేషణ లైసెన్సుల కోసం వేలాన్ని ప్రారంభించింది. తెలంగాణ ప్రభుత్వ సూచన మేరకు సింగరేణి మూడు బ్లాక్లను ఎంచుకుని వాటిపై అధ్యయనం చేసి, వేలంలో పాల్గొంది. మధ్యప్రదేశ్‌లోని పదార్ ప్రాంతంలో ప్లాటినమ్ గ్రూప్ ఎలిమెంట్స్, ఆంధ్రప్రదేశ్‌లోని చంద్రగిరి వద్ద రేర్ ఎర్త్ ఎలిమెంట్స్, కర్ణాటకలోని దేవదుర్గ్ వద్ద బంగారం, రాగి గనులు. ఈ మూడు గనుల కోసం ఈ నెల 13, 14, 19 తేదీలలో ఆన్‌లైన్ వేలం జరిగింది. ఇందులో కర్ణాటకలోని దేవదుర్గ్ గనుల అన్వేషణ లైసెన్స్‌ను సింగరేణి దక్కించుకుంది.

# పాతబస్తీ ఓల్డ్ సిటీ కాదు.. ఒరిజినల్ సిటీ: సీఎం రేవంత్ రెడ్డి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటున్న వారికి ప్రజలే అడ్డుకట్ట వేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో డిస్ట్రిక్ట్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. నగర అభివృద్ధిలో మాజీ ముఖ్యమంత్రులు నారా చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డిల పాత్రను గుర్తు చేసుకున్నారు. రాజీవ్ గాంధీ ఆశయాల వల్లే ఐటీ రంగంలో తెలుగు యువత అగ్రస్థానంలో ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు. భవిష్యత్తు కోసం ప్రభుత్వం సిద్ధం చేస్తున్న తెలంగాణ రైజింగ్-2047 ప్రణాళికలో మూసీ ప్రక్షాళన , మెట్రో విస్తరణ వంటి కీలక ప్రాజెక్టులు ఉన్నాయని ఆయన వెల్లడించారు.

మూసీ నది ప్రక్షాళనను ఎందుకు అడ్డుకుంటున్నారని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. పేద ప్రజలు మురికిలో బతకాలని ఎవరూ కోరుకోరని, మూసీ నదిని శుభ్రం చేసి పాతబస్తీకి పూర్వ వైభవాన్ని తీసుకొస్తామని ఆయన హామీ ఇచ్చారు. హైదరాబాద్‌లోని పాతబస్తీని 'ఓల్డ్ సిటీ'గా కాకుండా, 'ఒరిజినల్ సిటీ'గా గుర్తించాలన్నారు. నగర అభివృద్ధికి వ్యతిరేకంగా పనిచేస్తున్న శక్తులను ప్రజలే అడ్డుకోవాలని రేవంత్ రెడ్డి కోరారు.

రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సరైన సౌకర్యాలు లేవని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని సదుపాయాలతో కొత్త కార్యాలయాలను నిర్మిస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. ఈ నిర్మాణాలకు ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయడం లేదని, ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ఈ కార్యాలయాలు నిర్మిస్తున్నామని ఆయన తెలిపారు. హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్న వారు ప్రజలకు శత్రువులని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చుతున్న వారు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు వస్తే వారిని ఏదో తప్పు చేసిన దోషుల్లా చూసే పరిస్థితి ఉంది. హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్‌లో 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉంటే, సదుపాయాలు లేక దారుణంగా ఉన్నాయి. రాష్ట్రంలో 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సంవత్సరానికి 19 లక్షల డాక్యుమెంట్లు చేస్తున్నారు. ఈ కార్యాలయాల్లో వసతులు పెంచడం వల్ల ప్రభుత్వానికి ఆదాయమే కాకుండా గౌరవం కూడా పెరుగుతురదన్నారు..

# రాజీవ్ గాంధీకి నివాళులు అర్పించిన కళ్లెం సుజాత రెడ్డి



**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**
భారతదేశ అభివృద్ధి ఆధునికతకు పునాది వేసిన దూరదృష్టి గల నాయకుడు భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గం హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు చెన్నగౌని రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు కళ్లెం సుజాత రెడ్డి పాల్గొని స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు యువజన కాంగ్రెస్ నాయకులు మహిళా విభాగం నాయకులు పాల్గొన్నారు.

# తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో ఎంబిబిఎస్ డాక్టర్ గా చెలామణి

**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**
తెలంగాణ మెడికల్ కౌన్సిల్ (టిజిఎంసి ) విజిలెన్స్ ఆఫీసర్ చేపట్టిన తనిఖీల్లో భాగంగా బయటపడ్డ నకిలీ ఎంబిబిఎస్ డాక్టర్ గా చలామణి అవుతున్న రాజేష్ కుమార్ పై విజిలెన్స్ అధికారుల ఫిర్యాదు మేరకు చేసుకొని దర్యాప్తు చేస్తున్న హయత్ నగర్ పోలీస్ ఇన్స్పెక్టర్ నాగరాజ్ గౌడ్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హయత్ నగర్ లోని డాక్టర్ శ్వేతా హెల్త్ కేర్ అండ్ డయాగ్నస్టిక్ సెంటర్ నందు డాక్టర్ గా రాకేష్ కుమార్ ఎంబిబిఎస్ చలామణి అవుతూ హలోపతి వైద్యం అందిస్తున్నారని ఆరోపణ మేరకు ఏప్రిల్ 13 2025న విజిలెన్స్ అధికారులు చేపట్టిన తనిఖీల్లో భాగంగా ఒక రోగిలా నటిస్తూ డాక్టర్ రాకేష్ కుమార్ చేస్తున్న అలోపతి మందులను సూచించి బ్యాచిలర్ ఆఫ్ హోమియోపతి మెడిసిన్ అండ్ సర్జరీ (బిహెచ్ఎంఎస్) డిగ్రీని ఐస్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, రిజిస్ట్రేషన్ నెంబర్ ఏపీఎంసీ / ఎఫ్ఎంఆర్ / 7630 ని చూపించే కన్సల్టేషన్ ఫైల్ ను చూపించగా అది ఆధునిక వైద్యంలో తప్పుదారి పట్టించే విధంగా ముడిపడి ఉందని అన్నారు. ధ్రువీకరణ తర్వాత ఏపీఎంసీ / ఎఫ్ఎంఆర్/ 7630 నెంబర్ అతని ఆయుష్ రిజిస్ట్రేషన్తో సంబంధం కలిగి ఉందని ఏదైనా ఎంబిబిఎస్ అర్హతతో సంబంధం లేకుండా వైద్యం చేస్తున్నారని తద్వారా అతను ఆధునిక వైద్యం అభ్యసించడానికి వీలు కల్పిస్తుందని కనుగొనబడిందని డాక్టర్ రాకేష్ కుమార్ కూడా నంబర్ తప్పుగా ముద్రించడం పొరపాటు చేశారని పేర్కొన్నారు అతను నెంబరు 2024లో ఇలాంటి అనధికార పద్ధతుల కోసం టాస్ స్పోర్ట్స్ పోలీసులు నిర్వహించిన దర్యాప్తులో పేర్కొన్నారు. డాక్టర్ రాకేష్ కుమార్ పై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హయత్ నగర్ ఇన్స్పెక్టర్ నాగరాజ్ గౌడ్ తెలిపారు.

# చేవెళ్ల మాజీ ఎంపీ ఇంట్లో ఐటీ సోదాలు

(మొదటి పేజీ తరువాయి)

**డీఎస్ఆర్ గ్రూప్‌పై ఐటీ అధికారులు ఫోకస్...**
ప్రధానంగా డీఎస్ఆర్ ఇన్‌ఫ్రా స్ట్రక్చర్, డీఎస్ఆర్ బిల్డర్స్ అండ్ డెవలపర్స్, డీఎస్ఆర్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్, డీఎస్ఆర్ ప్రైమ్ స్పేస్ వంటి రియల్ **ఎస్టేట్ కంపెనీలపై అధికారులు దృష్టి సారించారు. ఈ కంపెనీల ఆఫీసులు, ప్రాజెక్ట్ సైట్లు, డైరెక్టర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు, సీఈఓ ఇళ్ళలోనూ విస్తృతంగా సోదాలు జరిగాయి.**

**రంజిత్ రెడ్డి ఇంట్లో రెండ్రోజులుగా సోదాలు...**
**రంజిత్ రెడ్డి డీఎస్ఆర్ కన్స్ట్రక్షన్ కంపెనీలో భాగస్వామిగా ఉన్న విషయం తెలిసిందే. అందువల్ల ఆయన ఇల్లు ప్రధాన టార్గెట్‌గా మారింది. నిన్న తెల్లవారుజామునే నాలుగు ఐటీ టీమ్స్ ఆయన ఇంటికి చేరుకుని తనిఖీలు ప్రారంభించాయి. అర్ధరాత్రి వరకూ తనిఖీలు జరగగా.. ప్రస్తుతం కూడా ఒక బృందం ఇంకా తనిఖీలు కొనసాగిస్తోంది.**

**నగదు, పత్రాలు, లాకర్లు స్వాధీనం...**
ఈ తనిఖీల్లో అధికారులు భారీ మొత్తంలో నగదు, పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా కంపెనీ అధినేతలు, రంజిత్ రెడ్డి కుటుంబ సభ్యుల బ్యాంకు లాకర్లు కూడా గుర్తించారు. వీటిని నేడు తెరవనున్నట్లు సమాచారం. డీఎస్ఆర్ గ్రూప్ చేపట్టిన రియల్ ఎస్టేట్ ప్రాజెక్టుల్లో అనధికారిక నగదు లావాదేవీలు జరిగాయనే అనుమానాలపై ఈ దాడులు జరుగుతున్నట్లు తెలుస్తోంది.

**ఏపీ లిక్కర్ స్కామ్ తో లింక్...**
ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కాంలో లింక్ ఉన్న శ్రీనివాస కన్స్ట్రక్షన్స్, శ్రీనివాస ఇన్‌ఫ్రా కార్యాలయాల్లోనూ ఐటీ అధికారులు సోదాలు కొనసాగిస్తున్నారు. ఈ కంపెనీల ఆర్థిక లావాదేవీలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు సమాచారం. రంజిత్ రెడ్డి డీఎస్ఆర్ గ్రూప్‌తో పాటు మరికొన్ని కంపెనీలతో ఆర్థిక లావాదేవీలు జరిపినట్లు ప్రాథమికంగా ఆధారాలు లభించాయని టాక్. అయితే ఈ దాడుల వెనుక ఉన్న పూర్తి వివరాలు ఇంకా అధికారికంగా బయటకు రావాల్సి ఉంది. లిక్కర్ స్కామ్ దిశగా కొత్త ఆధారాలు బయటపడే అవకాశముందని ఐటీ శాఖ వర్గాలు సంకేతాలు ఇస్తున్నాయి.

# మేడారం జాతరకు రూ.150 కోట్లు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
ఆసియాలోనే అతి పెద్ద గిరిజన ఉత్సవంగా పేరుగాంచిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర వచ్చే ఏడాది, అనగా 2026లో ఘనంగా జరగనుంది. ఈ జాతరను తెలంగాణ కుంభమేళా అని కూడా పిలుస్తారు. ఈ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించింది. ఈ జాతర నిర్వహణతో పాటు శాశ్వత నిర్మాణాల కోసం గిరిజన సంక్షేమ శాఖ ఏకంగా రూ. 150 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇది గతంలో ఎన్నడూ లేని విధంగా జాతరకు కేటాయించిన అత్యధిక మొత్తం అని మంత్రి సీతక్క తెలిపారు.

**జాతర తేదీలు, ప్రాధాన్యత..**
మంత్రి సీతక్క ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయం ఆదివాసీల పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని ఆమె అన్నారు. రెండు సంవత్సరాలకొకసారి జరిగే ఈ జాతర తేదీలను పూజారుల సంఘం ఇప్పటికే ప్రకటించింది. నాలుగు రోజుల పాటు ఈ జాతరను అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. జనవరి 28, బుధవారం నాడు.. సారలమ్మ గద్దెకు చేరుకుంటారు. జనవరి 29 గురువారం రోజున సమ్మక్క గద్దెపైకి చేరిక జరుగుతుంది. జనవరి 30 శుక్రవారం నాడు భక్తులు అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకోవచ్చు.. ఆ తర్వాత జనవరి 31, శనివారం రోజున సమ్మక్క, సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజులు తిరిగి వన ప్రవేశం చేస్తారు.

**మౌలిక వసతుల అభివృద్ధి...**
ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు జాతర ప్రాంతంలో శాశ్వత నిర్మాణాలు, రహదారులు, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల కల్పన కోసం ఉపయోగించబడతాయి. దీని ద్వారా భక్తులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అమ్మవార్లను దర్శించుకోవడానికి వీలవుతుంది.

**మేడారం జాతర వెనుక అసలు కథ ఇదే...**
ఈసారి జాతర పండుగను మరింత గొప్పగా, చారిత్రాత్మకంగా నిర్వహించడానికి అధికారులు అన్ని రకాలుగా ప్రణాళికలు రచిస్తున్నారు. గిరిజన సంస్కృతి, వారసత్వానికి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతను ఇస్తుందని మరోసారి రుజువు అయింది. మేడారం సమ్మక్క సారక్క జాతరకు ఎంతో ఘటన చరిత్ర ఉంది. కాకతీయులపైనే విరోచితంగా పోరాడిన ఘనమైన చరిత్ర వీళ్లది.

# జోకర్‌ను ఎన్నుకుంటే పాలన సర్కస్‌లానే ఉంటుంది

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
వేలాడుతున్న విద్యుత్తు తీగలను సరిచేయలేక విద్యుత్ అధికారులు మొత్తం అన్ని కేబుల్ వైర్లనూ కత్తిరించడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. జోకర్‌ను ఎన్నుకుంటే, అతని పాలనలో ఇలాంటి సర్కస్ ఫీట్లే చూడాల్సి వస్తుందని ఆయన ఎద్దేవా చేశారు.

ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లు (ISPs), వినియోగదారులకు ముందస్తు సమాచారం లేకుండా ఇంటర్నెట్ కేబుల్స్‌ను టీజీఎస్‌పీడీసీఎల్ అధికారులు కట్ చేశారని కేటీఆర్ తెలిపారు. దీనివల్ల లక్షలాది మంది వినియోగదారులు ఇబ్బంది పడ్డారని పేర్కొన్నారు. వర్క్‌ఫ్రం హోమ్‌కు ఆటంకం కలిగి రోజువారీ జీవితం గందరగోళంలో పడిందని చెప్పారు. ఫలితంగా సోషల్‌మీడియా మొత్తం బాధితుల ఆవేదనతో నిండిపోయిందన్నారు. ఇంటర్నెట్ కేబుల్స్‌తో ఏమైనా సమస్య ఉంటే దాన్ని ఒక పద్ధతి ప్రకారం సరిచేయాలని సూచించారు. కానీ రేవంత్ సర్కార్ నిర్లక్ష్యంతోనే ఇలాంటి హఠాత్పరిణామాలను చూడాల్సి వస్తుందని విమర్శించారు.

రామంతాపూర్‌లో ఆదివారం రాత్రి శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో ప్రమాదం జరగడం, కేబుల్ కారణంగా రథానికి కరెంట్ షాక్ తగిలి ఐదుగురు చనిపోయిన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం హడావుడిగా దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించింది. యుద్ధ ప్రాతిపదికన డిష్ కేబుల్, ఇంటర్నెట్ వైర్ల కత్తిరింపు చేపట్టింది. ఈ మేరకు డిప్యూటీ సీఎం మల్లుభట్టి విక్రమార్క ఆదేశాలతో విద్యుత్తు సిబ్బంది మంగళవారం రెచ్చిపోయారు. స్తంభాల పై ఉన్న కేబుళ్లను ఎక్కడికక్కడ కట్ చేయడంతో దక్షిణ డిస్కం పరిధిలోని అన్ని ప్రాంతాల్లో గందరగోళ పరిస్థితి నెలకొన్నది. ఒకేరోజులో విద్యుత్తు సిబ్బంది చాలా ప్రాంతాల్లో డిష్ కేబుళ్లు, ఇంటర్నెట్ లైన్లు కట్ చేశారు. కరెంట్ పోల్స్‌పై ఉన్న కేబుల్ వైర్లను తొలగించడంతో ఇంటర్నెట్ సేవలు మొత్తంగా నిలిచిపోయాయి. హైదరాబాద్ సిటీ వ్యాప్తంగా వేల మంది కేబుల్, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లు ఉన్నారు. ఇప్పుడు కరెంట్ సిబ్బంది వైర్లు కట్ చేస్తుండటంతో ఇంటర్నెట్ సేవలు పూర్తిగా ఆగిపోయాయి.

కరెంట్ స్తంభాలకు ఉన్న కేబుల్స్ తొలగించడంతో ఒక్కసారిగా ఇంటర్నెట్ సేవలు నిలిచిపోయాయి. వైఫై కనెక్షన్లు ఉన్నట్టుండి ఆగిపోవడంతో ఏం జరిగిందో తెలియక చాలామంది 'వర్క్ ఫ్రం హోం' సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు తలలుపట్టుకు కూర్చున్నారు. తాము పనిచేసే సమయంలో కాల్స్ మధ్యలో ఉండగా ఒక్కసారిగా కనెక్షన్ ఎర్రర్ రావడంతో వారి ఎంప్లాయీస్ వాట్సాప్ గ్రూప్స్‌లో మెసేజ్ పెట్టి ఆ తర్వాత చూస్తే దాదాపుగా హైదరాబాద్‌కు చెందిన ఉద్యోగులంతా ఇదే తరహా మెసేజ్‌లు పెడుతుండటంతో ఏం జరిగిందంటూ ఆరా తీశారు. అప్పటికే తమ కాలనీల్లో ఇంటర్నెట్ వైర్లు కుప్పలు కుప్పలుగా కట్ చేసి పడి ఉండటంతో ఎప్పుడు పునరుద్ధరిస్తారోనంటూ ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. వీకెండ్స్ అయితే ఏదోలా సర్దుకుపోవచ్చు కానీ వారం ప్రారంభంలోనే ఇలాంటి పరిస్థితి వస్తే తమ కంపెనీలు ఎలా స్పందిస్తాయోనంటూ టెకీలు టెన్షన్ పడుతున్నారు.

ఇప్పుడంతా ఇంటర్నెట్‌మయం. ఇండ్లల్లో ఓటీటీలు, డిష్‌లు కూడా నెట్‌తోనే నడుస్తున్నాయి. అలాంటిది మంగళవారం ఉదయం నుంచి ఒక్కసారిగా ఇంటర్నెట్ నిలిచిపోవడంతో సర్వీస్ ప్రొవైడర్లకు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. మళ్లీ నెట్ ఎప్పుడొస్తుందంటూ అడిగినా ప్రొవైడర్లు స్పందించడం లేదని పలు కాలనీవాసులు చెప్పారు. ఆ తర్వాత తమ కాలనీలు, వీధుల్లో ఎక్కడపడితే అక్కడ స్తంభాల వద్ద కేబుల్స్ కట్ చేసి ఉండటం చూసి వాటిపై ఆరా తీస్తే కరెంట్ వాళ్లు వచ్చి తీసేశారని తెలియడంతో ప్రస్తు తం ప్రజలు ఒక్కసారిగా ఆగ్రహం వ్యక్తంచేశారు.

గతంలో చాలాసార్లు సర్వీస్ ప్రొవైడర్లు, కేబుల్ సంస్థలతో సమావేశమైనా వారు పెడచెవిన పెట్టారని విద్యుత్తు శాఖ ఉన్నతాధికారులు చెప్తున్నారు. కేబుల్స్ కారణంగా పోల్స్‌పై సరఫరాలో అంతరాయాలను సవరించాల్సిన తమ లైన్‌మెన్లకు ఇబ్బంది అవుతున్నదంటూ మీటింగ్‌ల్లో మాట్లాడుకోవడమే తప్ప కేబుళ్ల విషయంలో అసలు సీరియస్ నెస్ చూపలేదని ఓ రిటైర్డ్ విద్యుత్తు అధికారి చెప్పారు. ముఖ్యంగా క్షేత్రస్థాయి సిబ్బంది కేబుల్స్ విషయంలో కుమ్మక్కవడం మూలానే ఈ పరిస్థితులు తలెత్తుతున్నాయని, బస్తీల్లో స్తంభాల వద్ద కుప్పలుకుప్పలుగా కేబుల్స్ కనిపిస్తాయని తెలిపారు. ఒక్కో పోల్ వద్ద సుమారు 20 నుంచి 30 కిలోల కేబుల్స్ ఉన్నట్టు ప్రతి సందర్భంలో ఆయా పోల్స్‌ను సందర్శించి లోపాలపై సమీక్షించే లైన్‌మెన్ నుంచి డీఈ స్థాయి అధికారి వరకు తెలిసినా పట్టించుకోరని డిస్కంలోనే చర్చ నడుస్తున్నది. రామంతాపూర్ లాంటి ఘటనలు జరిగినప్పుడు ఒక్కసారిగా ఏదో హడావుడి చేసేసి మళ్లీ పాతపద్ధతిలోనే పోతారని చెప్పుకొంటున్నారు. కొన్ని అనవసర కేబుళ్ల తొలగింపు ప్రక్రియ మానేసి ఇంటర్నెట్, డిష్ కేబుళ్లను తొలగించడం వల్ల సామాన్యులు, ఉద్యోగులు ఇబ్బంది పడతారన్న విషయాన్ని డిస్కం అధికారులు, ప్రభుత్వ పెద్దలు మరిచిపోయారని, మెదడుపెట్టి ఆలోచించి ప్రజలకు ఉపయోగపడే నిర్ణయాలు తీసుకోవాలనిన్నారు.

కాంగ్రెస్ సర్కారు ఆదేశాలతో ఎన్‌పీసీడీఎల్ చేస్తున్న 'కేబుల్ కటింగ్' పనులపై వేలాది మంది నెటిజన్లు సోషల్ మీడియా వేదికగా మండిపడుతున్నారు. ఇలాంటి నిర్ణయాలు తీసుకునే ముందు ఏమాత్రం ఆలోచించరా? అని ఫైర్ అవుతున్నారు. కనీస సమయం కూడా ఇవ్వకుండా హఠాత్తుగా వర్కింగ్ డేస్‌లో కట్ చేస్తే ఉద్యోగాలు ఎట్లా చేసుకోవాలని నిలదీస్తున్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
గురువారం
21.08.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## వివిధ కార్యక్రమాలకు హాజరైన పల్లా సుందర్ రాంరెడ్డి

**దేవరుప్పుల, విశాలభారతి:**
మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్వహించిన వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి. అలాగే మండలంలోని బాధిత కుటుంబాల ఇంటికి వెళ్ళి వారిని పరామర్శించారు. వారితో పాటు బిఆర్ఎస్ మండల నాయకులు,మండల యూత్ నాయకులు,కార్యకర్తలున్నారు.



# హయత్ నగర్ చరిత్ర, గొప్పతనం ప్రతిబింబించేలా బొడ్రాయి ఉత్సవాలు



- బొడ్రాయి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన మధుయాష్కీ గౌడ్
- ఉత్సవాలకు రూ.2లక్షల విరాళం ప్రకటన

**ఎల్బీనగర్, విశాలభారతి:**
హయత్ నగర్ గ్రామ చరిత్ర, గొప్పతనం ప్రతిబింబించేలా బొడ్రాయి ఉత్సవాలను నిర్వహించాలని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. అక్టోబర్ 9 నుంచి 12 వరకు హయత్ నగర్ గ్రామ బొడ్రాయి (నాభిశిల) ప్రతిష్టాపన మహోత్సవాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఉత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్, కరపత్రాలను ముఖ్యఅతిథిలుగా హాజరైన మధుయాష్కిగౌడ్, సుధీర్ రెడ్డి హయత్ నగర్ లోని అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మధుయాష్కి మాట్లాడుతూ... గ్రామస్తులందరూ కులాలకు, రాజకీయాలకతీతంగా ఐక్యమత్యంతో ఉత్సవాల నుండి నిర్వహించాలని సూచించారు. తాను పుట్టి పెరిగిన గ్రామమైన హయత్ నగర్ లో బొడ్రాయి ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమని, తన వంతుగా రూ. 2 లక్షలను విరాళంగా ఇస్తున్నట్లు ప్రకటించారు. బొడ్రాయి పండుగ అనగానే తన చిన్నప్పుడు స్మృతులు గుర్తుకు వస్తున్నాయని... హయత్ నగర్ లో హనుమాన్, దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించే వారని పేర్కొన్నారు. బేధాభిప్రాయాలను పక్కనపెట్టి ఐకమత్యంతో ఉత్సవాల నిర్వహించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కళ్లెం నవజీవన రెడ్డి, కొప్పుల నరసింహారెడ్డి, మాజీ కార్పొరేటర్ సామ తిరుమల్ రెడ్డి, భాస్కర్ యాదవ్, మాజీ కార్పొరేటర్ వజీర్ ప్రకాష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ కళ్లెం రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత గుర్రం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ హయత్ నగర్ అధ్యక్షులు చెన్నగోని రవీందర్ గౌడ్, ఎల్బీనగర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్ పర్సన్ బోడ బిక్షపతి, గ్రామ పెద్దలు నక్క దర్శన్ గౌడ్, కళ్లెం శంకర్ రెడ్డి, దిండు ప్రవీణ్ గౌడ్, టైగర్ శ్రీనివాస్, తాటి చెట్టు సునీల్ గౌడ్ , ఎర్ర వెంకటేష్, నక్క వెంకటేష్ గౌడ్, గజ్జి శ్రీశైలం యాదవ్, పండాల శ్రీనివాస్ గౌడ్, భాస్కర్ సాగర్, బెన్నూరు శైలేష్, గజ్జి శ్రీనివాస్ యాదవ్ పారంద స్వామి, గుడాల మల్లేష్, గడ్డం బాలు తదితర పెద్దలు పాల్గొన్నారు.

# కాలేజీ యాజమాన్యం అమానుషం



### విద్యార్థులు ఆలస్యంగా వచ్చారని బయట నిలబెట్టిన వైనం

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
ఓ.కాలేజీ యాజమాన్యం అమానుశానికి పాల్పడింది. విద్యార్థులు ఆలస్యంగా వచ్చారని వారిని బయట నిలబెట్టింది. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ పరిధిలో ఉన్న వ్యాలీ ఒక్ జూనియర్ కళాశాలలో బుధవారం ఉదయం జరిగింది. విద్యార్థులు, వారి తల్లిదండ్రుల వివరాలు ఇలా ఉన్నాయ్. వ్యాలీ ఓక్ జూనియర్ కళాశాలలో సుమారు వెయ్యి మందికి పైగా విద్యార్థులు. చదువుకుంటున్నారు. అయితే బుధవారం ఉదయం కాలేజీ 8.30 గంటలకు కాలేజీ ప్రారంభం అయింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కొందరు విద్యార్థులు కళాశాలకు ఆలస్యంగా చేరుకున్నారు. దీంతో వారిపై కళాశాల యాజమాన్యం తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తూ వారిని సుమారు గంట సమయం పాటు కళాశాల బయట నిలబెట్టింది. దీంతో విద్యార్థులు తీవ్ర మనోవేదనకు గురయ్యారు. ఈ విషయాన్ని తమ తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లారు. ఆ తర్వాత వారికి కౌన్సెలింగ్ నిర్వహించి లోపలికి అనుమతించారు. విద్యార్థులను బయట నిలబెట్టారు అనే విషయమై వివరణ కోరెందుకు కళాశాల ప్రిన్సిపల్ ను ఫోన్లో సంప్రదించే యత్నం చేయగా స్పందించలేదు. కాలేజీ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని విద్యార్థులు తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

# ఈదమ్మ పోచమ్మ దేవాలయంలో ఘనంగా శంకు పూజ

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
రాజేంద్రనగర్ సర్కిల్ పరిధి లోని బుద్వేల్ గ్రామంలో కొలువై ఉన్న అతి పురాతనమైన శ్రీశ్రీశ్రీ ఈదమ్మ,పోచమ్మ, దేవాలయంలో శంకు పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది అమ్మవార్ల దేవాలయ నిర్మాణానికి సంబంధించిన శంకు పూజ కార్యక్రమాలు బుధవారం, వేద పండితులు రేవల్ల రాజుశర్మ నిర్వహించారు. శంకు పూజ అనంతరం మహిళలు మంగళ హారతులు పట్టారు అనంతరం దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.



ఈ కార్యక్రమానికి వెసేల్ల గ్రూప్ ఆఫ్ కంపెనీ అధినేత శివానంద్ రెడ్డి,దయానంద్, మైలార్దేవపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి,రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ ప్రతినిది జయప్రకాష్,మాజీ కౌన్సిలర్ డేవిడ్ దయానంద్,అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్, డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షులు జీ.బాబురావు రాజేంద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొక్క ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నేతలు లలిత్ వర్రీ,రగడంవల్లి శ్రవణ్,పెండ్యాల శ్రీధర్,రజినీకాంత్ గౌడ్,దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు గ్రామస్థులు చుట్టుపక్కల కాలనీలు బస్తిల వాసులు,పేద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## డ్రైనేజ్ సమస్యలను పరిష్కరిస్తాం

**నాచారం, విశాలభారతి:**
మల్లాపూర్ డివిజన్ పరిధిలోని బాబానగర్ కాలనీ నాచారం బస్తి వాసులు కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ని వార్డ కార్యాలయంలో కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారు గత కొన్ని ఏండ్లుగా డ్రైనేజి మరియు వర్షపు నీరు రోడ్డు పైన నిలవడం వలన తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని సమస్య పరిష్కారం కొరకు నూతన భూగర్భ డ్రైనేజీతో పాటు రోడ్డు ఎత్తుని కూడా పెంచి నూతన రోడ్డు వేయాలని కోరారు.కార్పొరేటర్ సానుకూలంగా స్పందించి సమస్యకు శాశ్వతంగా పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని జలమండలి మేనేజర్ సిరాజుద్దీన్, జిఎచ్ఎంసి ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మల్లమ్మ, ప్రశాంత్, వెంకటేష్, హనుమంతు, జగన్, శ్యామ్, స్వామి తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి ఉత్సవాలు

**మల్లాపూర్, విశాలభారతి:**
ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మల్లాపూర్ డివిజన్ లోని స్వామి వివేకానంద నగర్ కాలనీ కమాన్ దగ్గర రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద నిర్వహించిన స్వర్గీయ రాజీవ్ గాంధీ 81వ జయంతి ఉత్సవాలకు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి పూల మాలలు వేసి మహనీయునికి ఘన నివాళులు అర్పించారు, ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంజి రెడ్డి,సితారామ్ రెడ్డి,మల్లాపూర్ అధ్యక్షులు సాయి కుమార్,వివిధ డివిజన్ అధ్యక్షులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాళ్లు,యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎస్సీ,ఎస్టి ఓబీసీ నాయకులు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు, సేవాదళ్, మైనారిటీ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా రాజీవ్ గాంధీ ఖేల్ ఉత్సవ్ రన్

**ఎల్బీనగర్, విశాలభారతి:**
మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని ఆల్ ఇండియా రాజీవ్ గాంధీ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో "రాజీవ్ గాంధీ ఖేల్ ఉత్సవ్ రన్ " ను కొత్తపేట ఓమ్ని చౌరస్తాలో క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, టిపిసిసి క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ , ఎమ్మెల్సీ బొగ్గారపు రావు దయానంద్ , స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి ప్రారంభించారు. కొత్తపేట నుంచి సరూర్నగర్ ఇండోర్ స్టేడియం వరకు 3కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తపేట ఓమ్ని చౌరస్తా, ఎన్టీఆర్ నగర్ చౌరస్తా వద్ద రాజీవ్ గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మధుయాష్కి సూచన మేరకు సరూర్నగర్ స్టేడియంలో జిమ్ ఏర్పాటు కోసం రూ.2.50 కోట్ల ను కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన క్రీడా పాలసీతో ఎంతోమంది విద్యార్థులకు, క్రీడాకారులకు మేలు చేకూరుతుందన్నారు. తాను కూడా క్రికెట్ క్రీడాకారుడునని, తన చిన్నప్పుడు ప్రోత్సహించేవారు లేరని, ఆడుకోవడానికి ఆట స్థలాలు కూడా లేవని పేర్కొన్నారు.కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేడు విద్యార్థులకు మంచి అవకాశాలు కల్పిస్తూ క్రీడా యూనివర్సిటీతో పాటు క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. క్రీడాకారులు పట్టుదల, కసితో క్రీడలపై దృష్టి పెట్టి పతకాలు సాధించాలన్నారు.కార్యక్రమంలో కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర రెడ్డి , కాంగ్రెస్ సీనియర్ నేత దేప భాస్కర్ రెడ్డి , జిల్లా క్రీడాభివృద్ధి సంస్థ కార్యదర్శి వెంకటేశ్వరరావు , ఏసీపీ కృష్ణయ్య , ఆల్ ఇండియా రాజీవ్ గాంధీ స్పోర్ట్స్ అథారిటీ అధ్యక్షులు దొంతి వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీపాల్ రెడ్డి , కోశాధికారి రాజశేఖర్ రెడ్డి , పిసిసి ప్రధాన కార్యదర్శి పృథ్వీ చౌదరి , కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు లింగాల కిషోర్ గౌడ్, వేణుగోపాల్ యాదవ్, సురేందర్ రెడ్డి , మంజులా రెడ్డి, శశిధర్ రెడ్డి , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బుడ్డా సత్యనారాయణ , నేలపాటి రామారావు , పాశం అశోక్ గౌడ్ , పన్యాల జైపాల్ రెడ్డి , గణేష్ నాయక్ , బద్దూరి వెంకటేశ్వర్ రెడ్డి , బద్రీనాథ్ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## పేదలకు లబ్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**తొర్రూరు, విశాలభారతి:**
ప్రతి పేదలకు అన్ని విధాలుగా లబ్ధి చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న కొత్త రేషన్ కార్డులను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు తూర్పు పట్టణంలోని రేషన్ షాప్ లో నూతన లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పేదల కష్టాలను అర్థం చేసుకొని ఆహార భద్రతతో పాటు రేషన్ కార్డులను అందించిందన్నారు. పల్లె ప్రజలకు అండగా నిలిచే విధంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య,చాపల బాపురెడ్డి,గంజి విజయపాల్ రెడ్డి,గుండాల నర్సయ్య,జలకం శ్రీనివాస్, వెంకటాచారి,తాళ్లపల్లి బిక్షం గౌడ్, సొంటి రెడ్డి భాస్కర్ రెడ్డి, నడిగడ్డ శ్రీనివాస్,కల్లూరి కుషాల్, రాజేష్ యాదవ్, జింజిరాల మనోహర్,ముద్దసాని సురేష్, వెలుగు మహేశ్వరి, పంజా కల్పన, జలీల్,గూడేల్లి రామచంద్రయ్య, జలగం వెంకన్న,మహేష్ యాదవ్, యశోద,దేవేందర్, రేషన్ షాప్ డీలర్లు సోమిరెడ్డి, సోమయ్య, శ్రీనివాస్, వార్డు ఆఫీసర్లు మురళి, అజయ్, నరేష్, సురేష్, బ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

గురువారం
21.08.2025
హైదరాబాద్

epaper:vishalabharati.com
www.vishalabharati.com





# యూరియా కోసం అధికారి కాళ్ళు మొక్కిన రైతు



- పాడుబడ్డ బాత్రూంలో రైతుల ఆధార్ కార్డులు పాస్ బుక్ జిరాక్స్ లు పడివేత
- పోలీసుల పహారాలు యూరియా పంపిణీ
- తొర్రూర్ పిఎసిఎస్ సందర్శించిన ఆర్డిఓ గణేష్..డిఎస్పి కృష్ణ కిషోర్

**తొర్రూరు, విశాలభారతి:**
మహబూబాబాద్ జిల్లా,తొర్రూరు పట్టణ కేంద్రంలో యూరియా కొరత రైతుల ఆవేదనకు దారి తీసింది. బుధవారం తెల్లవారుజామున నాలుగు గంటల నుండే రైతులు అమ్మపురం రోడ్డులోని పిఎసిఎస్ కార్యాలయం ఎదుట బారులు తీరారు. అయితే గతంలో సమర్పించిన ఆధార్ జిరాక్స్ పత్రాలు కనబడకపోవడంతో వాటిని వెతికే క్రమంలో పక్కనే ఉన్న పాడుబడ్డ బాత్రూం వద్ద వదిలివేయబడ్డాయి. దీంతో రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్‌పై మండిపడ్డారు. యూరియా కొరతతో రెండు ఎకరాల రైతుకు కేవలం ఒకే బస్తా కేటాయించడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఒక రైతు అధికారి కాళ్ళ మొక్కాడు. రైతులు మాట్లాడుతూ,"బిఆర్ఎస్ పాలనలో రైతులకు కావలసినంత యూరియా అందించేవారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు ఇంత అవమానకర పరిస్థితిని ఎదుర్కోవాల్సి వస్తోంది'' అని వాపోయారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అధికారులు పిఎసిఎస్ వద్దకు చేరుకొని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. రైతులకు సంఘీభావంగా బిఆర్ఎస్ నాయకులు అక్కడికి చేరుకొని అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు డిఎస్పి కృష్ణ కిషోర్, ఆర్డీవో గణేష్, ఎమ్మార్వో శ్రీనివాస్, ఏవో రామ్ నరసయ్య, ఎస్సై గొల్లమూడి ఉపేందర్, మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, పాకనాటి సునీల్ రెడ్డి, శ్రీరామ సుధీర్, రైతులు, పిఎసిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### వినాయక మండపాల ఏర్పాటుకు
## పోలీస్ పోర్టల్



**తొర్రూర్, విశాలభారతి:**
వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా,జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వినాయక మండపాల నిర్వాహకులు, పోలీస్ పోర్టల్ లో ఆన్లైన్ ద్వారా విగ్రహాల ఏర్పాటు కు సంబంధించిన పూర్తి సమాచారం తెలియజేయాలని తొర్రూర్ ఎస్సై ఉపేందర్ తెలిపారు. https://policeportal.tspolice.gov.in/index.htm ఆన్లైన్ లింక్ ను క్లిక్ చేసి అందులో దరఖాస్తు దారుని వివరాలు,విగ్రహం ఏర్పాటు చేస్తున్న ప్రదేశం,ఏ ఏరియా పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుంది.విగ్రహం ఎత్తు, విగ్రహం ఏర్పాటు చేస్తున్న మండపం ఎత్తు,కమిటీ సభ్యుల పేర్లు వారి ఫోన్ నెంబర్లు,విగ్రహం ప్రతిష్టించే రోజు,నిమజ్జనం చేసే తేదీ సమయం,ప్రదేశం,ఆ ప్రదేశానికి ఏ వాహనంలో చేరుకుంటారు.అన్ని వివరాలు మండప నిర్వహకులు, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు,వాలంటీర్ల వివరాలు,ఫోన్ నెంబర్లు చిరునామా పూర్తిగా నమోదు చేయాలని సూచించారు. ఆన్లైన్ ద్వారా వివరాల నమోదుకి సంబంధించి ఏవైనా సందేహాలుంటే పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని సూచించారు .పర్యావరణ పరిరక్షణకు ఉత్సవ కమిటీ సభ్యులు మట్టి విగ్రహాల ప్రతిష్టాపనకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఎలాంటి అత్యవసర సమయంలోనైనా పోలీస్ యంత్రాంగం 24 గంటలు అందుబాటులో అప్రమత్తంగా ఉంటుందని,శాంతి భద్రతలకు సంబంధించి ఎటువంటి సమాచారం ఉన్న వెంటనే డయల్ 100 డయల్ 112 ను సంప్రదించాలని తెలియజేశారు.

# మానవత్వం చాటుకున్న నల్ల శ్రీరామ్





**దేవరుప్పుల, విశాలభారతి:**
లింగాలఘనపురం మండలం,వడిచర్ల గ్రామ పరిధిలో జనగామ-సూర్యాపేట ప్రధాన రహదారిలో సూర్యాపేట నుండి కరీంనగర్ వెళుతున్న బొలేరో కారు డివైడర్ ను ఢీ కొట్టడంతో కారులో ఉన్న భార్యభర్తలిద్దరూ ఘోర ప్రమాదానికి గురై కొన ఊపిరితో ఉండగా వారి ఇద్దరు పిల్లలు స్వల్ప గాయాలతో బయట పడ్డారు.అదే సమయంలో దేవరుప్పుల నుండి జనగామకు వెళుతున్న దేవరుప్పుల మండల పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ తన వాహనాన్ని రోడ్డుప్రక్కకు నిలిపి హుటాహుటిన ప్రమాదానికి గల కారణాలు తెలుసుకొని కారులో ఉన్న వారిని స్థానికులతో కలిసి కిందికిదింపి చిన్నారులకైన గాయాలను తన కర్చీఫ్ తో క్లీన్ చేసి చిన్నారులను జిల్లా కేంద్రంలో ఉన్న ఏరియా ఆస్పత్రికి అంబులెన్స్ లో తరలించారు.వారితో పాటు దేవరుప్పుల మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న,కాంగ్రెస్ పార్టీ నాయకులు అశోక్,సాత్విక్, అఖిల్,స్థానికులున్నారు.

# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి ఘన నివాళి

**ఆర్మూర్, విశాలభారతి:**
భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలను నందిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం హైదరాబాద్ లోని గాంధీభవన్ లో ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఐటి రంగాన్ని అభివృద్ధి చేసిన మహనీయుడని కొనియాడారు. రాజీవ్ గాంధీని యువత స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్, ఏఎంసి డైరెక్టర్ పెంట ఇంద్రు ఓడు, సీనియర్ నాయకులు పిప్పెర సాయ రెడ్డి,మీసాల సుదర్శన్,మోహన్ రావు,బట్టు సాయిరాం,శ్రీకాంత్,సతీష్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి



**వాజేడు, విశాలభారతి:**
భారతదేశ ఐటీ రంగాల పితామహుడు మాజీ ప్రధా ఓనమంత్రి రాజీవ్ గాంధీ 81 వ జయంతి వేడుకలు వాజేడు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ వాజేడు మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ మాట్లాడుతూ దేశంలో ఐటి టెలికం విప్లవానికి పునాదులు వేసి 21వ శతాబ్దంలో దేశాన్ని కొత్త దిశగా నడిపించి దిశనిర్దేశం చేశారని దేశ ప్రధానిగా ప్రతిపక్ష నేతగా యువతరంలో శక్తివంతమైన మార్పులను రాజీవ్ గాంధీ కాంక్షించారని ఆయన అన్నారు ప్రపంచంతో దేశం పోటీపడేలా అడుగులు వేశారు ఆచరణలో నేటి తరానికి మార్గదర్శిగా నిలిచారన్నారు. భారత్ ఏడవ ప్రధానమంత్రిగా 1984నుంచి 1989 వరకు సేవలందించారు. దేశాన్ని అంతర్జాతీయ స్థాయిలో ఎదిగేలా ఆయన కృషి చేశారని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాగారం మాజీ సర్పంచ్ తల్లడి ఆదినారాయణ వాజేడు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు దాట్ల సీతారామరాజు చిచ్చడి వెంకటేశ్వర్లు సాధన పల్లి సుధీర్ అనుముల సంజీవ చెన్నం శ్రీనుయాలం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### "మోతెవరి లవ్ స్టోరీ" వెబ్ సిరీస్‌లో
## ఆదివాసి యువకుడు



**మణుగూరు, విశాలభారతి:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం సింగిరెడ్డిపల్లి పంచాయతీ దేవనగరం గ్రామానికి చెందిన ఆదివాసి యువకుడు, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు తొలెం శ్రీనివాస్ ఓ వెబ్ సిరీస్‌లో నటించి గుర్తింపు తెచ్చుకున్నారు. తెలుగు ఓటీటీ వేదిక జీ5లో ఆగస్టు 8న విడుదలైన 'మోతెవరి లవ్ స్టోరీ' వెబ్ సిరీస్ వారం రోజుల్లోనే 50 మిలియన్ స్ట్రీమింగ్ నిమిషాలు సంపాదించి ట్రెండింగ్లో నిలిచింది. ఈ సిరీస్‌లో తొలెం శ్రీనివాస్ దుబాయ్ ఏజెంట్ పాత్రలో నటించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఆయన చిరుమల్ల ఆశ్రమ పాఠశాలలో 10వతరగతి, పినపాక జూనియర్ కళాశాలలో ఇంటర్, ఇల్లెందులో డిగ్రీ నల్లగొండలో బీఈడీ, కాకతీయ విశ్వవిద్యాలయంలో ఎంఏ (తెలుగు, డిస్టెన్స్) పూర్తి చేశారు. డైరెక్టర్ బుర్ర శివకృష్ణ, హీరో అనిల్ గిలా ఆశీర్వాదంతో ఈ వెబ్ సిరీస్‌లో నటించే ఛాన్స్ లభించిందని శ్రీనివాస్ తెలిపారు.
తాజాగా ఓటీటీలో విడుదలైన ఈ సిరీస్‌లో స్థానిక యువకుడు నటించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసి ఆయనకు అభినందనలు తెలిపారు.

# పేద విద్యార్థులకు సహాయం

**మణుగూరు, విశాలభారతి:**
మండలంలో గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఖమ్మం వారి ఆధ్వర్యంలో, మండలంలోని శ్రీ శ్రీ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో, మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న సుమారు 500 మంది నిరు పేద విద్యార్థిని, విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, పెన్నులు,నోట్ పుస్తకాలు , పలకలు ఎంఈఓ జి.స్వర్ణ జ్యోతి, చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ జి . స్వర్ణ జ్యోతి మాట్లాడుతూ నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేయడం చాలా సంతోషకరమని ఇటువంటి సహాయాన్ని అందిస్తున్నటువంటి గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు . మారుమూల గిరిజన గ్రామాలలో పేద పిల్లలకు సహాయం చేయడానికి ఇటువంటి స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు రావడం చాలా అభినందనీయమనీ, మరియు భవిష్యత్తును వెలుగు లతో నింపాలి అంటే అది విద్య తోనే సాధ్యం అని విద్యార్థులకు సూచించారు. పేద పిల్లలకు సాయం చేస్తున్న జి ఎస్ ఎస్ సంస్థ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సిబ్బంది జి.యస్.యస్ ప్రతినిధులు కే.పుల్లారావు , సెక్రటరీ స్వామి,ప్రిన్సిపల్ మల్లేశ్వర రావు, హాస్టల్ ఇన్చార్జ్ సురేష్, పి. ఇ.టి వెంకటేశ్వర్లు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# రెండు గేట్లను ఎత్తివేసిన అధికారులు

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు ఉస్మాన్ సాగర్ లోని పెద్ద ఎత్తున ఈసీ వాగు ద్వారా నీరు వచ్చి చేరడంతో ఉస్మాన్ సాగర్ నీటిమట్టం పెరిగిపోవడం జరిగింది. ఉస్మాన్ సాగర్ ఫుల్ ట్యాంక్ లెవెల్ 1790 ఫీట్లు కాగా ప్రస్తుత నీటిమట్టం 1789 ఫీట్లు వరకు నీరు రావడం తో అధికారులు ఉస్మాన్ 2 గేట్లను ఒక ఫీట్ మేరా ఎత్తి దిగువకు నీరు వదలడం జరిగింది. హిమాయత్ సాగర్ రెండు గేట్లు ఎత్తి 2 వేల క్యూసెక్కుల నీటిని మూసీలోకి వదులుతున్న అధికారులు ఈ గేట్లు ఎత్తడంతో మూసి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అలాగే ఎగువ ప్రాంతాల్లో వర్షం పడితే ఈ గేట్లను మరొక ఫీటు ఎత్తి దిగువకు నీటిని వదిలే అవకాశం ఉంటుంది కాబట్టి మూసి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.
ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ జనరల్ మేనేజర్ సంతోష్ కుమార్ ఇతర ఇరిగేషన్ సిబ్బంది మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు



# సిపిఎస్ ను రద్దు చేయాలి

**తొర్రూరు, విశాలభారతి:**
సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని హరిపిరాల హైస్కూల్ హెచ్ఎం బి వెంకటేశ్వరరావు పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు గుణగంటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సిపిఎస్ రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినం రోజున రాష్ట్ర శాఖ పిలుపుమేరకు హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద పిఆర్టియు ఆధ్వర్యంలో చేపట్టిన మహాధర్నాను ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా మహా ధర్నాకు సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీఎస్ హెచ్ఎం దర్గయ్య, ఉపాధ్యాయులు రవి, మధుకర్ రెడ్డి, సంపత్, కుమార్,శంకర్, రవీందర్, ఆంజనేయులు, మహేందర్, రాజు, లత, శ్రీనివాస్, సరిత, అనురాధ, రమేష్, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# భూములు ఇచ్చిన రైతులకు న్యాయం జరగాలి

**మణుగూరు, విశాలభారతి:**
మణుగూరు మండల జరిగిన ప్రజా అభిప్రాయ సేకరణలో భూములు కోల్పోయిన రైతులకు శాశ్వత పరిష్కారం, ఉద్యోగం ఎకరానికి 50 లక్షలు,ఇవ్వాలని, సిపిఎం మండల కార్యదర్శి సాంబశివరావు అన్నారు. బుధవారం నాడు ప్రజాభిప్రాయ సేకరణలో ఆయన మాట్లాడుతూ మణుగూరులో ఉన్నటువంటి రాజుపేట, విఠల్ రావు నగర్, గాంధీ బొమ్మ సెంటర్, గాంధీనగర్, పగిడేరు, తిర్లాపురం, సింగారం, మణుగూరు పట్టణం పర్యావరణ సమస్యతో మంచినీళ్లు, గాలి కలుషితం, వంటి సమస్యలతో ప్రజలు విపరీతమైన అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్నారని ఆయన తెలిపారు. సింగరేణి యంత్రాంగం మాత్రం తూతు మంత్రంగా పనులు చేసి గొప్పగా చెప్పుకుంటున్నారన్నారు. హాస్పిటల్, ఉపాధి అవకాశాలు భూ నిర్వాసితులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వాలని ఆయన అన్నారు. అనంతరం ప్రజాభిప్రాయ సేకరణలో సిపిఎం నాయకులు జెసికి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నెల్లూరు నాగేశ్వరరావు, దామల్ల వెంకన్న, సి ఐ టి యు బ్రాంచ్ కార్యదర్శి వల్లూరి వెంకటరత్నం, నాయకులు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## రాజీవ్ గాంధీ జయంతి వేడులను నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

**దేవరుప్పుల, విశాలభారతి:**
పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి ఆదేశాల మేరకు దేవరుప్పుల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో భారత రత్న, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు ఉప్పుల సురేష్ బాబు, మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న,మండల ఎస్టీ,ఎస్సీ,బిసి సెల్ అధ్యక్షులు భూక్య సజ్జన్,ఇనుముల నాగరాజు,కాడబోయిన గణేశ్, %చీూఖ×% మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు బోనగిరి యాకస్వామి,ఓడపల్లి రవి,రెడ్డి రాజుల రమేశ్, రాంచందర్ నాయక్,రాజేందర్ నాయక్, కడారి అంజయ్య,ఆయా గ్రామ శాఖ అధ్యక్షులు వరికెల రతన్,శ్రీనివాస్,యాదగిరి,యువజన నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.